నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 02, జనవరి 2025 పేజీలు: 04



## కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి రక్షణకు ఎంపీని కలిసిన బీజేపీ బృందం

2 లో..

# ఉత్తర హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ లైన్ క్లియర్

- ఫలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి
- ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన మర్రి

ఫోకస్ న్యూస్, అల్వాల్/కంటోన్మెంట్ జనవరి 01:

ఉత్తర హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు లైన్ క్లియర్ అయింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్యారడైజ్ నుండి అల్వాల్ మీదుగా శామీర్ పేట వరకు మెట్రో రైలు ప్రాజెక్టుకు మోక్షం లభిస్తుందని మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇటీవల మర్రి రాజశేఖర్ రెడ్డి శాసన సభలో డిసెంబర్ 20వ తేదీన, 2ఫేస్ ఉత్తర హైదరాబాద్‌లో మెట్రో కనెక్టి విటీపై ప్రశ్న అడి గారు. అదేవిధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలసి, ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించి వినతిపత్రం సమర్పించారు. ఆ సందర్భంగా రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ఉత్తర హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కు మార్గం సుగమమైందాని మర్రి రాజశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించి, త్వరగా ఆదేశాలు జారీ చేయాలని చెప్పిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.





## భక్తులతో కిటకిటలాడిన ఉమామహేశ్వర ఆలయం

- భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేసిన దేవస్థాన పాలకమండలి
- ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన అచ్చంపేట ఆర్టీసీ డిఎం
- ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- వాహనాల రద్దీ లేకుండా చర్యలు తీసుకున్న పోలీస్ డిపార్ట్మెంట్

2 లో..



## కొత్త ఏడాది సందర్భంగా ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

2వ పేజీలో..









# భక్తులతో కిటకిటలాడిన ఉమామహేశ్వర ఆలయం

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 1:**

నూతన సంవత్సరము సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్‌లోని ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానానికి భక్తులతో కిటకిటలాడడం జరిగినది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సంవత్సరము కాలము పాటు అన్ని రకాలుగా అందరికీ మంచి జరగాలని ఉద్దేశముతో ఉమామహేశ్వర దేవస్థానానికి చుట్టుపక్కల ప్రాంతం నుండి మరియు ఇతర రాష్ట్రాల నుండి భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో భక్తులకు ఎలాంటి సమస్యలు కలగకుండా శ్రీ ఉమామహేశ్వర స్వామి యొక్క దర్శనము అందరికీ సంతోషంగా దర్శించుకునేందుకు ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి మరియు పాలకమండలి సభ్యులు అదేవిధంగా కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేయడంతో పాటు దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి కార్యనిర్వాహన అధికారి శ్రీనివాసులు ఉదయం నుండి దేవస్థానం వద్దనే ఉండి పరివేక్షణ ఉన్నారు. అదేవిధంగా భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టిసి డిపార్ట్మెంట్ భక్తుల కోసం భోగా ఉమామహేశ్వర నుండి కొండపైకి వెళ్లటానికి ఆర్టీసీ డిఎం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగినది. అదేవిధంగా వాహనాల రద్దీ దృష్ట్యా అచ్చంపేట పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రత్యేక చొరవతో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకోవడం జరిగినది.



## శ్రీ మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహ స్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 1:**

ఉప్పునుంతల మండలం మండలం మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్ మరియు పాలక మండల సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం జనవరి 9న ఉదయం 11:00లకు పాలకమండలిలిఉంటుంది అని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మీడియా సమావేశంలో తెలియజేయడం జరిగినది. కావున నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు పాల్గొని విజయవంతం చేయగలరని అతి ప్రాచీన పురాతనమైన దేవాలయాల్లో శ్రీ మామిలపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి జిల్లాలో ఎమ్మెల్యేలు ఎంపీ మంత్రుల సహకారంతో దేవాలయం అభివృద్ధి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తాని అని రానున్న రోజుల్లో లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అన్ని రకాల వసతులు సదుపాయాలతో కూడిన దేవాలయంగా తీర్చిదిద్దాము. దేవాలయం కింద పరిధిలో ఉన్నటువంటి భూములను గత ప్రభుత్వ పాలకులు అక్రమంగా పట్టాలు చేశారు వాటిని స్వాధీనం చేసుకొని దేవాలయ భూములను పకడిబందిగా రక్షిస్తాం యొక్క ప్రమాణ స్వీకార మహోత్సవంలో అందరు పాల్గొని విజయవంతం చేయగలరు తెలియజేయడం జరిగినది.



## కొత్త ఏడాది సందర్భంగా ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 1:**

నల్లమల్ల అచ్చంపేట నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ కూడా సహకాసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్దేశంతో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పంపునంతల మండలం మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. అదేవిధంగా రఘుపతి పేట రామగిరి లోని శ్రీ రాముల వారి దేవస్థానాన్ని సందర్శించి శ్రీ రాములవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అచ్చంపేట నియోజకవర్గ ప్రజల్లో నిండు నూరేళ్లు సుఖశాంతులతో జీవించాలని స్వామి వారిని మనసారా కోరడమైనది అదేవిధంగా తెలకపల్లి మండలంలోని రాకొండలో ఉన్నటువంటి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అన్ని దేవస్థానం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ స్వామిని స్వామి వారి తీర్థప్రసాదాలతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి రక్షణకు ఎంపీని కలిసిన బీజేపీ బృందం

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భారత్)-జనవరి 1:**



అచ్చంపేట పట్టణంలో గల 293 సర్వే నెంబర్‌లో గల 4 ఎకరాల 32 కుంటల భూమి మొన్నటివరకు ప్రభుత్వ భూమిగా రికార్డులలో ఉండగా నేడు కొంతమంది ఆ స్థలాన్ని కబ్జా చేసుకొని దర్జాగా చదును చేస్తూండటాన్ని నిరసిస్తూ అచ్చంపేట బీజేపీ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్ తో కలిసి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ని కలవడం జరిగింది. సుమారు 50 కోట్ల రూపాయల విలువ గల అట్టి ప్రభుత్వభూమి అన్యాక్రాంతమవుతుంటే అధికారులు, ప్రభుత్వం అచ్చంపేట స్థానిక శాసనసభ్యులు చోద్యం చూస్తున్నారని రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా ఒకసారి ఇది ప్రభుత్వ భూమి అని ఇల్లు లేని పేదలు వందలాది మంది అక్కడ గుడిసెలు వేసుకోవడానికి ప్రయత్నిస్తే అధికారులు మరియు పోలీసులు ఇది ప్రభుత్వ భూమియని అధికారులతో మాట్లాడి మీలో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని చెప్పడం జరిగిందని ఎంపీ రఘునందన్‌కి వివరించారు. ఆ తర్వాత అధికారులు కూడా ఈ భూమి మాదియని చెప్పుకున్న వారిని పత్రాలు పరిశీలించి ఇది ప్రభుత్వ భూమి అని రికార్డులలో చూపించడం జరిగినది. అదే స్థలంలో ఇది ప్రభుత్వ భూమి అని మొన్నటి వరకు మున్సిపాలిటీ వారు రోజువారి చెత్తను అక్కడే డంపు చేయడం జరిగినది. కానీ నేడు కొంతమంది అట్టి స్థలాన్ని కబ్జా చేసుకుని ఆ మూకపై చదును చేస్తున్నారని తెలిపారు. గత రికార్డులని ప్రభుత్వ స్థలంగా ఉన్న విషయాన్ని స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు కోర్టులకు తెలపాల్సింది పోయి గమ్మున కూర్చోన్న విషయాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్ రఘునందన్ దృష్టికి తీసుకొచ్చారు. ఇట్టి విషయమై మెదక్ ఎంపీ బీజేపీ జాతీయ నాయకులు ఫైర్ బ్రాండ్ రఘునందన్ రావు కూడా స్పందిస్తూ అక్కడినుండి అచ్చంపేట ఆర్డీవో మాధవికీ ఫోన్లో అడిగి విషయం తెలుసుకున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడటంలో పూర్తిగా సహకరించాలని కోరారు. ఇంతటి విలువైన ప్రభుత్వ భూమి ప్రజలకు చెందాల్సినటువంటి ఆ భూమి లోపల దర్జాగా కబ్జాకోరులు కోరలు చాచి కూర్చుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించడం జరిగింది. ఇట్టి విషయమై స్థానిక బిజెపి నాయకులు గట్టిగా ఉద్యమించాలని సూచించడం జరిగినది అందుకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అందుకోసం అవసరమైన న్యాయ సలహాలు గానీ మరే ఇతర విషయాల్లో గాని ప్రజలవెన్నంటి ఉండి అట్టి భూమిని కాపాడుకోవాలని రఘునందన్ రావు చెప్పడం జరిగినది. ఎంపీని కలిసే కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరు జానకి, బిజెపి జిల్లా కార్యదర్శి కుందేళ్ళ సైదులు యాదవ్, అచ్చంపేట బిజెపి పట్టణ నాయకులు రంగినేని రవీందర్లు పాల్గొన్నారు.

# స్నేహా చికెన్ వ్యర్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు



**-ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలి**

**-బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

అధికారుల అండదండలు...ప్రజాప్రతినిధుల అభయ హస్తంతో స్నేహ చికెన్ పరిశ్రమ యాజమాన్యం రెచ్చిపోతుందని,స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని, వెంటనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు స్పందించి చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండు చేశారు.బుధవారం అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామ చెరువు సమీపంలో స్నేహ చికెన్ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను వారి ఇష్టా రాజ్యంగా కాలువలలో వదులుతున్నారని మండిపడ్డారు.స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి బలీదుపల్లి, పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళు తున్నాయన్నారు.రామన్‌పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు.పెద్దమునగల్ చేడ్, బలీదుపల్లి శివారు మధ్యలో జహంగీర్ పీర్ దర్గా దగ్గర నెమలులు, జింకలు ఎక్కువగా ఉంటాయని,ఈ కలుషిత నీరు త్రాగి వాటితో పాటు పశువులు, గొర్రెలు కూడా చనిపోతున్నాయన్నారు.ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ... ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పరిశ్రమను మూసివేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బిసి పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, నాయకులు వెంకటన్న గౌడ్, అంజన్న యాదవ్, దేవర శివ, రమేష్ సాగర్, మల్లేష్ యాదవ్, మ్యాదరి రాజు, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ కు బుద్ధారం గండి ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ పెంటారావు ఘన సన్మానం చేశారు. బుధవారం నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయనతోపాటు కౌన్సిలర్ బ్రహ్మం చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్ లు గండి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పెంటారావు వారికి ప్రత్యేక దర్శనం చేయించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## రేవంత్ రెడ్డిని కలిసిన బండి రమేష్

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్.**

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ జనవరి 01:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బాలనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలందరూ బండి రమేష్ ను షాలువ పూల బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి బండి రమేష్ లు పరస్పరం శు భాకాంక్షలు తెలియజేసుకున్న తర్వాత నియోజకవర్గం రాజకీయల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం రక్షణ సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 1

భారతదేశంలో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం ఒక మైలురాయి అని అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట పట్టణంలో బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితినూతన సంవత్సర-2025 క్యాలెండర్ ను అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం, పౌరులకు సాధికారత కల్పించడం లో దోహదపడుతుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడం కోసం బలమైన చట్టపరమైన చర్యలు పౌరులు తమ హక్కులను వినియోగించుకోవడానికి అనువైన చట్టమే సమాచార హక్కు చట్టం-2005 అని ఎమ్మెల్యే అన్నారు..ప్రభుత్వ అధికారులను జవాబుదారీగా ఉంచడానికి ఇది శక్తివం తమైన సాధనం లా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి అజీమ్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీరావుల గిరిధర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు జనవరి1 నుండి 31 వరకు 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## మేకల ముత్యం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన... ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



తెలంగాణ ఉద్యమకారుడు, నాచారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. జన్మదిన సందర్భంగా మేకల ముత్యంరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లద్ద భాను ప్రసాద్, తిరుమల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



నూతన సంవత్సర 2025 సంబంధించిన నూతన క్యాలెండర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. నాచారం డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకుడు విఠల్ యాదవ్ డీసీఎం ఫ్లీట్ ఓనర్స్ అండ్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ కి సంబంధించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి విఠల్ యాదవ్ శాలువతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, నాచారం డివిజన్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, టేకులపల్లి రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు

# నేరాలను నియంత్రించడానికి సిసి కెమెరాలు ఎంతో తోడ్పాటు

### అరుణ్ యాదవ్ 45 దేవాలయాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం. ఒక్క సిసి కెమెరా వందమంది కానిస్టేబుళ్లతో సమానం: జంపన ప్రతాప్.



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 01:

నేరాలను నియంత్రించడానికి సి సి కెమెరాలు ఎంతో తోడ్పాటు అందిస్తుందని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ అన్నారు. బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గం చిన్నతోకట్ట నక్కలబస్తీలోని గడీల మైసమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయంలో, సీసీ కెమెరాలు దాత అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి, జంపన ప్రతాప్ ప్రారంభించారు. అనంతర జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు కంటోన్మెంట్ లోని అరుణ్ యాదవ్ తన సొంత డబ్బులతో 45 దేవాలయాలకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కంటోన్మెంట్ లోని అన్ని ఆలయాలకు సిసి కెమెరాలు అందించాలని కోరారు. అరుణ్ యాదవులు ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖేష్ యాదవ్, జాజుల క్రాంతి, కొండల్ యాదవ్, బల్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన జంపన ప్రతాప్

### ఆలయ నిర్వాహకులు జంపన ప్రతాప్ ను ఘనంగా సత్కరించారు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 01:



నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, వివిధ ఆలయాలలో, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బాపూజీ నగర్ లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం, న్యూ సిటీ కాలనీలోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని, మీరు అనుకున్న లక్ష్యాలని నెరవేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, కంపెల్లి శ్రీకాంత్, నర్సింహ, లక్ష్మణ్, శ్రీలత, నారాయణ, తదితరులు పాల్గొన్నారు..



# ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ ముద్దం

### కార్పొరేటర్ కు పుట్టినరోజు, నూతన శుభాకాంక్షలు వెల్లువ

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ జనవరి 01:

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పోరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలను తన నివాసంలో, బిఆర్ఎస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును శాలువతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్ బాయ్, గడ్డం నర్సింగ్ రావు, మేకల హరినాథ్, మక్కల సత్యనారాయణ, పోచయ్య, రాజు యాదవ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, మేరాజ్ భాయ్, రాజు, రాజు గౌడ్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ వివిధ కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తదితరులు ముద్దం నరసింహ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# నూతనోత్తేజం వెల్లి విరియాలి



పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 01

కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరిలో నూతనోత్తేజం వెల్లివిరియాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరంను పుర్కరించుకొని 2025కు స్వాగతం తెలుపుతూ బీఆర్ఎస్ శ్రేణులతో కలసి కేక్కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఒకరి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత చేదు అనుభవాలను వదిలి కొత్త వరవడితో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, దుంపాల.దామోదర్ రెడ్డి ప్యాక్స్ డైరెక్టర్ అనపురం. రవి మాజీ సర్పంచ్లు నునవత్. బాలు దుంపల.రఘు జాటోతు.హేమని గ్రామ పార్టీ అధ్యక్షులు కుకుట్ల వీరన్న, పోలాకొండ కృష్ణమూర్తి శర్మ. జాటోతు.శ్రీను,జాటోతు.సీత్య నాయక్ సమ్మయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీరాం పురుషోత్తం, బెల్లంకొండ.సోమనర్సయ్య కోట అశోక్, పోలేరు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భిక్షపతి, గద్దల. ఎల్లయ్య,యూత్ ఉపాధ్యక్షుడు కుకట్ల యాకన్న , అనుదీప్, యాకన్న, రాయరపు స్వామి, గణేష్ , చంద్రబోస్, కిషన్, శ్రీను, హేమని గద్దల.ఎల్లయ్య మహంకలి.యాకయ్య ధర్మరపు.యాకయ్యా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జనం మెచ్చిన పోలీస్ అధికారికి.. జన్మదిన శుభాకాంక్షలు...



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 01

మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా తనదైన "ముద్ర" తో జనానికి చేరువుగా పోలీసింగ్ విధానాన్ని తీసుకవెల్తూ.., శాంతిభద్రతల పరిరక్షణ తోపాటు, మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ఆపదవచ్చిన, సహాయం అవసరమైన ప్రతి సందర్భంలోనూ మేమున్నామని ధైర్యం నింపే విధంగా జిల్లాపోలీస్ యంత్రాంగాన్ని ముందుకు నడుపుతున్న మా... మహబూబాబాద్ జిల్లా పోలీస్ బాస్ సుధీర్ రాంనాద్ కేకన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు.

# మల్లంపల్లి పెరిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

పాలకుర్తి(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 01



మల్లంపల్లి పెరిక సంఘం నూతన కమిటీని బుధవారం గ్రామంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా చింతం సురేందర్, ఉపాధ్యక్షునిగా అత్తి సోమయ్య, కోశాధికారిగా శిరంశెట్టి మహేష్, కార్యవర్గ సభ్యులుగా కన్నె సంపత్, దొంగరి సోమేశ్ లు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సురేందర్ మాట్లాడుతూ...పెరిక సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేస్తానని, పెరికల ఐక్యత ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. రాజ్యాధికారమే ధ్యేయంగా పెరికెలు కృషి చేయాలని కోరారు. నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు చింతం రాజేశం, చింతం అశోక్ కుమార్, చింతం రమేష్, చింతం చిన్న సంపత్, శిరంశెట్టి వెంకన్న, శిరం శెట్టి యాకన్న, అరిగె యాకయ్య, చింతం మణి, శిరంశెట్టి సారయ్య, కొండ్ర అనిల్, శిరంశెట్టి కుమారస్వామి, అత్తి యాకన్న లు పాల్గొన్నారు.